క్లుప్తంగా

టీడీపీని వీడి .. వైసీపీలో చేరారు



పెదకూరపాడు: పెదకూరపాడు టీడీపీ నాయకులు మేకల రాంబాబు, షేక్ మస్తాన్, నాగుల్ మిలు, షేక్‌జిలానిలు శనివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నంబూరు శంకరరావు సమక్షంలో చేరారు. చేరినవారిని శంకరరావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని నంబూరు శంకరరావు కోరారు.

40 మంది వలంటీర్ల రాజీనామా

క్రోసూరు 25, ఎర్రబాలెం నుంచి 15 మంది



క్రోసూరు: క్రోసూరు, ఎర్రబాలెం వలంటీర్ల రాజీనామా చేశారు. క్రోసూరునుంచి 25మంది, ఎర్రబాలెం గ్రామానికి చెందిన 15 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా తమ విధులకు స్వస్తి చెప్పారు. ఈ మేరకు రాజీనామా పత్రాలు ఆయా సచివాలయ కార్యదర్శులకు అందజేసారు.

17మంది వలంటీర్ల రాజీనామా

రాజుపాలెం: మండలానికి చెందిన 17 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. ఈవోపిఆర్‌డీ పగడాల ముక్కంటికి రాజీనామా పత్రాలనందించారు. ఇనిమెట్లకు చెందిన 12 మంది, చౌటపాపాయపాలెం నుంచి నలుగురు ,రాజుపాలెం నుంచి ఇద్దరు వలంటీర్లు విధులకు స్వస్తి చెప్పారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలి



సత్తెనపల్లి: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేలా ప్రతీ ఒక్కరూ సహక రించాలని పల్నాడు జిల్లా సాయుధ బలగాల అదనపు ఎస్పీ రాజు కోరారు. సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో కొమెరపూడి, గుడిపూడి, పెద్దమక్కెన, లక్కరాజుగార్లపాడు, ధూళిపాళ్ల గ్రామాల్లో శనివారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ ఎస్పీ రాజు మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేకంగా నిఘా ఉంటుందన్నారు. ఇప్పటికే గత ఎన్నికల్లో అల్లర్లకు దిగిన వారిని ముందస్తు అరెస్టులు చేశామన్నారు.

ఘనంగా రాజావాసిరెడ్డి జయంతి

అచ్చంపేట : 18వ శతాబ్దంలో మండలంలోని చింతపల్లిని కేంద్రంగా చేసుకుని పరిపాలించిన శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి వేడుకలు శనివారం అచ్చంపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అభయాంజనేయ స్వామివారి విగ్రహ సెంటర్‌లోని వెంకటాద్రినాయుడు విగ్రహానికి వారసులు బుజ్జిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పాత కక్షల నేపథ్యంలో ఘర్షణ

ముప్పాళ్ళ: పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన చాగంటివారిపాలెంలో శు క్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివ రాల మేరకు..గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన ఉసర్తి రామాంజనేయ ప్రసాదు, ఉసర్తి శ్రీనివాసరావు కుటుంబాల మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో రామాంజనేయ ప్రసాదు పై శ్రీనివాసరావు కుటుంబసభ్యులు దాడి చేయడంతో తలకు గాయమైంది. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు అక్కడి నుంచి గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పీ.హాజరతయ్య తెలిపారు.

నేడు షేక్ ఖుదావన్ వర్ధంతి

క్రోసూరు: ప్రముఖ హార్మోనిస్టు షేక్ ఖుదావన్ 23వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు ఆయన తనయుడు షేక్ మస్తాన్ తెలిపారు. క్రోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని షేక్ ఖుదావన్ కళావేదికలో నివాళి కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

నేడు పలు గ్రామాలో వైఎస్సార్ సీపీ ప్రచారం

ముప్పాళ్ళ: మండలంలోని తురకపాలెం నుంచి జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు తెలిపారు.ఈ నెల 28న సాయంత్రం 4గంటలకు ప్రచారపర్వం మొదలవుతుందన్నారు. తురకపాలెం, కొంకావారిపాలెం, ముప్పాళ్ళ శివారు కాలనీ, ముప్పాళ్ళ గ్రామాల్లో ప్రచారం జరగనుందని తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పెత్తందార్ల పోకడలకు ఫుల్ స్టాప్ పెడదాం

- పేదల పక్షం.. సీఎం వైఎస్.జగన్ తత్వం
- పెత్తందారీ నైజం..చంద్రబాబు స్వభావం
- సంక్షేమ పాలన సాగాలంటే ఫ్యానుకు ఓటెయ్యండి
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- కట్టమూరులో ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



కట్టమూరులో ఇంటింటి ప్రచారంలో మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ఈ ఎన్నికల్లో వచ్చే ఫలితాలు రానున్న రోజుల్లో పెత్తందారుల పీచమణిచేందుకు దోహదపడతాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అభివర్ణించారు. కట్టమూరులో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమంకోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరితపిస్తుంటే, పెత్తందారులంతా కూటమిగా చేరి పేదలను అణగతొక్కేందుకు జట్టుకడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతిపక్ష పార్టీలకు మే 13న జరిగే పోలింగ్ లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదల పక్షం సీఎం జగన్ నైజమైతే, పెత్తందారీ తత్వం చంద్రబాబు నాయుడిదన్నారు. తాను ఏవి నెరవేర్చగలనో అలాంటి వాటినే హామీలుగా జగన్ మోహన్ రెడ్డి ప్రకటిస్తారన్నారు. చంద్రబాబు నాయుడికి అలాంటి సైద్ధాంతిక విలువలేమీ లేవని, హామీలిచ్చి వాటిని గాలికొదిలేయడంలో ఆయన చరిత్ర ఎనలేనిదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం అమలవుతోన్న సంక్షేమ పథకాలన్నీ భవిష్యత్తులో కొనసాగాలంటే జగన్ మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు 600 హామీలిచ్చి అధికారం చేపట్టాక మ్యానిఫెస్టోను దాచేసి, ప్రజలను మోసం చేశారన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందించారన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శక పద్ధతిలో సంక్షేమ పథకాలు అందిన దాఖలాలు మునుపెన్నడెప్పుడూ చూడలేదన్నారు. విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి నాడు-నేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలల రూపురేఖలు మార్చివేశారన్నారు. పేదల పక్షాన పోరాటం సాగిస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని, అప్పుడే సంక్షేమ రాజ్యం కొనసాగుతుందని అంబటి పిలుపునిచ్చారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్ ను ఆధిక్యతతో గెలిపించాలని కోరారు.



స్థానిక నాయకులతో మాట్లాడుతూ..

అంబటికి ఘన స్వాగతం

ప్రచారానికి ముందు గ్రామంలోని పోలేరమ్మ తల్లి ఆలయంలో అంబటి ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన అంబటి రాంబాబుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. యువకులు, మహిళలు, వృద్ధులనుంచి అపూర్వ ఆదరణ అంబటికి లభించింది. మహిళలు విజయ హారతులిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ ఛైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిల్కా జైపాల్, పాకాలపాడు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్, ఎమ్మెల్యే నంబూరుకు విజయం వరించాలని...

- పాదయాత్ర చేపట్టిన పార్టీ శ్రేణులు
- ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే సతీమణి వసంతకుమారి



పాదయాత్ర కార్యక్రమాన్ని, జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పీసపాడు(క్రోసూరు): వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగానూ. నంబూరు శంకరరావు రెండోసారీ ఎమ్మెల్యేగా విజయం సాధించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ శ్రేణులు పాదయాత్ర చేపట్టాయి. క్రోసూరు మండలం పీసపాడు గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీకి విజయం వరించాలని కాంక్షిస్తూ పాదయాత్ర చేపట్టారు. శనివారం ఉదయం ఆరు గంటలకు పీసపాడు వినాయకుడి గుడి నుంచి ప్రారంభమైన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు జెండా ఊపి ప్రారంభించారు. శ్రేణులతో పాటు నడిచి ఉత్సాహ పరిచారు. 42 కిలో మీటర్ల మేర మండుటెండను సైతం లెక్కచేయక సాగిన యాత్ర మధ్యాహ్నానికి మాదిపాడు గ్రామ సమీపంలో కొలువైన సత్తెమ్మ తల్లి వద్దకు చేరుకుంది. అక్కడ మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనస్వాగతం..ఆతిథ్యం

జై జగన్, జై నంబూరు శంకరరావు నినాదాల నడుమ పాదయాత్ర ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. అచ్చంపేటలో పాదయాత్రగా వచ్చిన వారికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి ఘనస్వాగతం పలికారు. కొత్తపల్లిలో స్థానిక నాయకులు ఆతిథ్యమిచ్చారు. కార్యక్రమంలో పీసపాడు మండల ఉపాధ్యక్షులు విప్పల వెంకట్రామిరెడ్డి, రాజశేఖరరెడ్డి, గొర్రెపాటి రాజు, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, పార్టీ మండల అధ్యక్షులు వెలది అప్పారావు, డాక్టర్ షరీఫ్, కాల్వపల్లి శ్రీనివాసరెడ్డి, మహిళలు, అభిమానులు అశేషంగా పాల్గొన్నారు.

పేదలు బాగుండాలంటే జగనన్నే సీఎం కావాలి

సినీ నిర్మాత, వైఎఎస్సార్‌సీపీ నాయకులు కోన వెంకట్



పాతనందాయపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సినీ నిర్మాత కోన వెంకట్

కర్లపాలెం: పేదలు బాగుండాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డే మరోసారి ముఖ్యమంత్రి కావాలని సినీ నిర్మాత, వైఎస్సార్ సీపీ నాయకులు కోన వెంకట్ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న జగనన్నే మళ్ళీ సీఎం కావాలని కాంక్షించారు. బాపట్ల అసెంబ్లీ, పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయం కోసం కోన వెంకట్ శనివారం పాతనందాయపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచార పత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా కోన రఘుపతిని, ఎంపీగా నందిగం సురేశ్ ను గెలిపించి జగనన్నను సీఎం చెయ్యాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కోన వెంకట్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో లేని విధంగా వివక్ష, అవినీతికి తావులేకుండా వలంటీర్ల ద్వారా అర్హులైన వారికే పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు,కావూరి శ్రీనివాస రెడ్డి, అక్కల రమణారెడ్డి ఆట్ల నాగేశ్వరరెడ్డి, పేరాల వెంకట సురేశ్, కేసాని ప్రసాద్, కంకిపాటి నాగరాజు, ఆట్ల హరిబాబురెడ్డి, దేవరకొండ రమేశ్, ఆసిఫ్ అలీ, జయభార త్‌రెడ్డి, రవి, వెంకటేశ్వరమ్మ, సలగల ధర్మేంద్ర, మార్పు బెనర్జి, నాగరాజురెడ్డి పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి సీఎం వైఎస్.జగన్



పట్టణంలోని రెండో వార్డులో ఎన్నికల ప్రచారంలో మంత్రి అంబటి రాంబాబు సతీమణి అంబటి విజయలక్ష్మి

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళల పక్షపాతి అని మరోసారి నిరూపితమైందని, ఇందుకు తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోనే అద్దం పడుతుందని మంత్రి అంబటి రాంబాబు సతీమణి విజయ లక్ష్మి వ్యాఖ్యానించారు. పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం సచివాలయం పరిధిలోని రెండో వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి విజయలక్ష్మీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్ సీపీ విడుదల చేసిన మేనిఫెస్టోలో మహిళల ఆర్థిక భరోసాకు సముచిత స్థానం, పథకాల పరిధిని విస్తరించడం హర్షణీయమరు. ఐదేళ్ల కాలంలో జగనన్న ప్రభుత్వం సచివాలయం పరిధిలో 8,566మంది లబ్ధిదారులకు రూ. 24,14,58,084 ల ను సంక్షేమ పథకాల రూపంలో నేరుగా వారి ఖాతాలో జమ చేసిందన్నారు. మరో రూ. 5.47 కోట్లు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా తన భర్త అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీగా డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌ను మెజారిటీ తో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. స్థానిక మహిళలకు మేనిఫెస్టో పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, మహిళా కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు

దొడ్లేరు(క్రోసూరు) క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో టీడీపీ సీనియర్ నేత షేక్ ఖాశిం సైదాతో పాటు మరో 20 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. దొడ్లేరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. జగనన్న పాలనపై నమ్మకంతోనే వైసీపీలో చేరుతున్నట్టు వారు తెలిపారు.

హసానాబాద్(క్రోసూరు): హసనాబాద్ గ్రామం నుంచి ఎనిమిది టీడీపీ కుటుంబాల సభ్యులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే నంబూరు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.

నేడు మూడు గ్రామాల్లో నంబూరు ప్రచారం

అచ్చంపేట : మండలంలోని చెరుకుపాలెం, పుట్లగూడెం, చింతపల్లి గ్రామాలలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కారకర్తలు పాల్గొనాల్సిందిగా మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య తెలిపారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు గడువు మే 4

సత్తెనపల్లి: ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణులుకాని విద్యార్థులకు సప్లమెంటరీ షెడ్యూల్ విడుదలైనట్లు ఆ శాఖ జిల్లా సమన్వయ కర్త కెఎం ఏ.హుస్సేన్ తెలిపారు. అపరాధ రుసుము లేకుండా ఈ నెల 29 నుంచి మే 4 వరకు ఆన్‌లైన్‌లో చెల్లించాలని ఆయన సూచించారు. జూన్ 1 నుంచి 8 వరకు పరీక్షలు జరగనున్నాయని, పూర్తి వివరాలకు సంబంధిత వెబ్ సైట్ ను సంప్రదించాలని హుస్సేన్ తెలిపారు.

చేజర్లలో కార్డన్‌సెర్చ్



నకరికల్లు : శాంతిభద్రలకు విఘాతం కలిగించినా, , చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని సత్తెనపల్లి డీఎస్పీ జి.గురునాథ బాబు హెచ్చరించారు. చేజర్ల లో శనివారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలతో తనిఖీలు చేశారు. తనిఖీల్లో రూరల్ సీఐ ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు

అందుకూరు,బాలెమర్రులో శంకరన్న సోషల్ మీడియా బృందం ప్రచారం



అందుకూరులో ప్రచారం చేస్తోన్న నంబూరు శంకరరావు సోషల్‌మీడియా టీం ప్రచారం

అందుకూరు(క్రోసూరు): అందుకూరు, బాలెమర్రు గ్రామాల్లో నంబూరు శంకరరావు సోషల్ మీడియా బృందం ఎన్నికల ప్రచారం చేపట్టింది. నంబూరు హయాంలో అందుకూరు, బాలెమర్రు గ్రామాల సంక్షేమానికి రూ.25.66 కోట్లు తీసుకురావటం జరిగిందని స్థానిక ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థించారు. రూ.3.71 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు రెండు గ్రామాలకు చేపట్టినట్లు తెలిపారు. రూ.40 లక్షలతో సచివాలయ భవనం, రూ.95 లక్షలతో నాడునేడులో పాఠశాల అభివృద్ధి, 31 లక్షలతో పాఠశాలల ప్రహరీగోడలు, రూ.71 లక్షలతో జలజీవవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి, రూ.1.07 కోట్లతో అందుకూరు,బాలమర్రు గ్రామాల్లో సీసీ రోడ్లు,గ్రావెల్‌రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. ప్రచారంలో సోషల్ మీడియా కార్యకర్తలు షేక్ బాజి, షేక్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి దరియావలి నామినేషన్ ఉప సంహరణ

సత్తెనపల్లి: సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన షేక్ దరియావలి శనివారం ఉపసంహరించుకున్నారు. ఈ విషయాన్ని రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ తెలిపారు.

శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి



తొండపి గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ బిందుమాధవ్

ముప్పాళ్ళ: శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కునేందులా ఓటర్లు పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని సమస్యాత్మకమైన ఆరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం పరిశీలించారు. దమ్మాలపాడు, తొండపి, రుద్రవరం, మాదల, నార్నెపాడు, పలుదేవర్లపాడుల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, స్థానికులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గొడవలకు, వివాదాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించేలా పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంటుందన్నారు..సమస్యలెదురైతే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు పోలీసుల దృష్టిలో సమానమే అన్నారు. ప్రహరీగోడలు లేని పోలింగ్ కేంద్రం వద్ద రెవెన్యూ శాఖ సమన్వయంతో బారీకేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయనతో పాటుగా సత్తెనపల్లి డీఎస్పీ గురునాథబాబు, సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం.రాంబాబు, ఎస్సై పీ.హాజరతయ్య, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

మేనిఫెస్టోపై వివిధ వర్గాల అభిప్రాయాలు

రైతుకిచ్చిన హామీ నెరవేర్చిన నాయకుడు జగన్



రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చిన మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. చంద్రబాబు రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి ముప్పతిప్పలు పెట్టారు. చివరకు వడ్డీ కూడా మాఫీ చేయలేదు. కానీ జగన్ మోహన్ రెడ్డి అలా చేయలేదు. రైతుభరోసా ఇస్తానన్నాడు. అధికారంలోకి వస్తే రైతు భరోసా రూ16 వేలకు పెంచుతానంటున్నారు. పెంచుతారంతే.

– బెల్లంకొండ పుల్లయ్య, రైతు, నకరికల్లు

కంటి పాపల్లా చూసుకున్నాడు



పింఛన్ తోనే బతుకుతున్న మాలాంటోళ్లను కంటిపాపల్లా చూసుకున్న వ్యక్తి సీఎం జగన్. చంద్రబాబు హయాంలో పింఛన్ తీసు కోవాలంటే పడిగాపులు కాసేవాళ్లం. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక హాయిగా ఉంది. ఇంటికే వచ్చి పింఛన్ ఇస్తున్నారు. ఇప్పుడు ఆ పింఛన్ రూ 3,500లకు పెంచుకుంటూ పోతామని చెప్పారు. అమలుచేసి చూపిస్తారు. ఆ నమ్మకం మాలో ఉంది. మా బాగోగులు చూస్తున్న ఆయనకే మా మద్దతు.

– పరసా పెద్దబ్బాయి, పింఛన్‌దారుడు, నకరికల్లు

జగన్ మాటపై నమ్మకం ఉంది

రాజుపాలెం: జగనన్న ప్రకటించిన తాజా మేనిఫెస్టో బాగుంది. ఆయన ప్రభుత్వంలో మా కుటుంబానికి రైతు భరోసా, డ్వాక్రా రుణమాఫీ, విద్యా దీవెన, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ పథకాలు అందాయి. చంద్రబాబు చెప్పింది చెయ్యరు. అది ఆయన నైజం. జగన్ మాటపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలి.

-కొర్రకూటి వెంకయ్య, పెదనెమలిపురి

అన్ని వర్గాల మేలు కోరేలా ఉంది



రాజుపాలెం : జగనన్న ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల సంక్షేమాన్ని ప్రతిబింబించేలా ఉంది. ఆయన పాలనలో మా కుటుంబానికి రైతు భరోసా, డ్వాక్రా రుణమాఫీ, విద్యాదీవెన, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ పథకాలు అందాయి. చంద్రబాబు మాయ మాటల్ని నమ్మే పరిస్థితిలో లేం.

– కొర్రకూటి వెంకయ్య, రైతు, పెదనెమలిపురి

నమ్మకానికి నిదర్శనం.. సీఎం జగన్



రాజుపాలెం : సీఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు స్థానం దక్కింది. జగన్ నిజానికి నిలువెత్తు నిదర్శనమైతే ..చంద్రబాబు అబద్ధానికి చిరునామా. మాలాంటి వృద్ధులు ,వికలాంగులు, వితంతువులకు ఓ భరోసా కావాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి.

– కొర్రకూటి ఏడుకొండలు, పింఛన్‌దారుడు, పెదనెమలిపురి

మళ్లీ జగనే సీఎం



రాజుపాలెం : జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నేను ఎంతగానో లాభపడ్డాను. డ్వాక్రా రుణమాఫీ, నెల నెలా పింఛన్ ఒకటో తేదీనే వచ్చింది. ఈ ఐదేళ్లు సాఫీగా సాగిపోయింది. ముందు ముందూ ఇలాగే ఉండాలనుకుంటున్నా. అందుకే మరోసారి జగనే సీఎం కావాలి. చంద్రబాబు చెప్పే మాటల్ని మేం నమ్మే స్థితిలో లేం.

– దాశరథి హనుమాయమ్మ, పింఛనుదారు

పేద ప్రజల అండ– వైఎస్సార్ సీపీ జెండా



మహిళలకు ప్రభుత్వపథకాలలబ్ధిని వివరిస్తున్న నంబూరు వసంత కుమారి

అమరావతి : ప్రతిపేదవాడికి అండగా వైఎస్సార్ సీపీ నిలుస్తుందని పెదకూరపాడు వైఎస్సార్ సీపీ నాయకురాలు నంబూరు వసంతకుమారి అన్నారు. శనివారం రాత్రి ముస్లింకాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలు నెరవేరాలన్నా, పేదల కష్టాలు తీరాలన్నా జగనన్నతోనే సాధ్యమన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలతో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయో ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, జెడ సభ్యుడు షేక్ హుమ్మీ, స్థానిక పార్టీ నాయకులు నంబూరు బాబూరావు, నిమ్మా విజయ సాగర బాబు, అల్లాబక్షు, షేక్‌నాగుల్‌జానీ, అదాం, సల్మాన్, మన్సూర్ లతోపాటు కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గూటికి పసుపులేటి ఓంకార్

సాదరంగా ఆహ్వానించిన మంత్రి అంబటి రాంబాబు



పసుపులేటి ఓంకార్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: పట్టణానికి చెందిన మాజీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసుపులేటి ఓంకార్ రాష్ట్ర మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి రాంబాబు సమక్షంలో శనివారం వైఎస్సార్ సీపీ గూటికి చేరారు. ఈమేరకు మంత్రి అంబటి ఓంకార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు, నాయకులకు స్వేచ్ఛ ఉంటుందన్నారు. స్థానిక నాయకులతో కలిసి పార్టీ ని అభివృద్ధి చేయాలని ఓంకార్‌కు సూచించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసేలా ఎన్నికల ప్రచారం చురుగ్గా చేపట్టాలన్నారు. ఓంకార్ ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరినా సంతృప్తికరంగా లేక పోవడంతో వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు వల్లెం నరసింహారావును సంప్రదించారు. తిరిగి వైఎస్సార్ సీపీలో చేరేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, పాకాలపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొర్లకుంట వెంకటేశ్వర్లు, రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు జూపల్లి పాల్, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 20 చింతపల్లి టీడీపీ కుటుంబాలు

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు.



అచ్చంపేట: చింతపల్లికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం వారంతా చింతపల్లి నుంచి క్రోసూరులోని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కార్యాలయానికి తరలి వెళ్లారు.వైఎస్సార్ సీపీకి అండగా ఉంటామంటూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువాలు కప్పి ఎమ్మెల్యే స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ నాగూర్‌వలి, షేక్ ఖాశింబి, షేక్ రసూల్, షేక్ మీరాబి, షేక్ మహబూబ్‌సుభాని, షేక్ జాన్‌సైదా, షేక్ గౌసియా బేగం, నరేష్, మొండెం చిన్నబ్బాయి, సాంబ్రాజ్యం, వీరరాఘవమ్మ, మంగమ్మ, వెంకటనారాయణ, పసుపులేటి నాగేశ్వరరావు, గురునాథం, బుజ్జి, వెంకటరమణ, సరస్వతి, లక్ష్మి, తిరుపతమ్మ తదితరులున్నారు.

టీడీపీ బూత్ కన్వీనర్ చేరిక:

తాళ్లచెరువుకు చెందిన టీడీపీ బూత్ కన్వీనర్ తుమ్మా సాగర్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మా విజయ ప్రతాప్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కిక్కురు అర్లారెడ్డి, ఎంపీటీసీ గోపు అంతోనిరెడ్డి, దేశెట్టి అనంతరామయ్య, జనార్థన్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఆకుల కోటేశ్వరరావు తదితరులున్నారు.